అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 25 అక్టోబర్ 2023 పేజీలు : 04





# రేపటి నుంచి వైఎస్ఆర్‌సిపి భారీ బస్సు యాత్ర

- అనంతలో శింగనమల నియోజకవర్గంలో ప్రారంభం

**అనంతపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త బ్యూరో**

మళ్లీ అధికారమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైకాపా వ్యూహాలు రచిస్తోంది. నేతల వరుస పర్యటనలు, యాత్రలతో నిత్యంప్రజల్లో ఉండేలా కార్యచరణ సిద్దం చేస్తోంది ఆ పార్టీ. అందులో భాగంగా బస్సు యాత్ర చేయాలని సీఎం జగన్ నిర్ణయించారు. సామాజిక న్యాయ యాత్ర పేరుతో జరిగే ఈ బస్సు యాత్రలో భాగంగా రోజూ మూడు ప్రాంతాల్లో వైసిపి నేతలు పర్యటించనున్నారు. ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ నేతలు పర్యటించే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల వైసీపీ నేతలతో చర్చించిన సీఎం ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో వైసీపీ సామాజిక న్యాయ యాత్రకు సంబంధించిన షెడ్యూల్‌ను పార్టీ అధిష్టానం ఫిక్స్ చేసింది. ఈ నెల 26 నుంచి నవంబర్ 9 వరకు మొదటి విడత బస్సు యాత్ర జరిగేలా వైసీపీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. ఆదివారాలు మినహా మిగిలిన ఆరు రోజులు యాత్ర కొనసాగనుంది. ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం, దక్షిణ కోస్తాలో తెనాలి, రాయలసీమలో శింగనమల నుంచి ఈ యాత్ర ప్రారంభం కానుంది. శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం నుంచి బస్సు యాత్ర ప్రారంభం కానుంది.

**బస్సు యాత్ర షెడ్యూల్ :** అక్టోబర్ 26 ఇచ్ఛాపురం తెనాలి శింగనమల, అక్టోబర్ 27న గజపతినగరం నరసాపురం తిరుపతి, అక్టోబర్ 28 భీమిలి ధీరాల పొద్దుటూరు, అక్టోబర్ 30 పాడేరు దెందులూరు ఉదయగిరి, అక్టోబర్ 31 ఆముదాలవలస నందిగామ ఆధోని నవంబర్ 1 పార్వతీపురం కొత్తపేట కనిగిరి, నవంబర్ 2 మాడుగుల అవనిగడ్డ చిత్తూరు, నవంబర్ 3 నరసన్నపేట కాకినాడ రూరల్ శ్రీకాళహస్తీ, నవంబర్ 4 శృంగవరపుకోట గుంటూరు ఈస్ట్ ధర్మవరం, నవంబర్ 6 గాజువాక రాజమండ్రి రూరల్ మార్కాపురం, నవంబర్ 7 రాజాం వినుకొండ నెల్లూరు రూరల్, నవంబర్ 9 అనకాపల్లి పామర్రు తంబళ్లపల్లె, ఇలా రాష్ట్ర వ్యాప్తంగా 3 ప్రాంతాల్లో ప్రతిరోజూ యాత్ర ఉంటుంది. మొత్తంగా డిసెంబర్ 31 వరకు 60 రోజుల పాటు సభలు జరుగుతాయి. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఈ యాత్రను నిర్వహించనున్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు ఈ యాత్రలో పాల్గొన్నారు. వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు వివరించడమే ఈ యాత్ర ఉద్దేశ్యం.

# పెట్టుబడులు కూడా తిరిగిరాలేదు..!

- ఎకరాకు 35వేలు ఖర్చుపెడితే 10వేలు కూడా రాని దిగుబడి
- వర్షాభావ పరిస్థితులతో తీవ్రంగా నష్టపోయిన వేరుశెనగ రైతులు
- న్యాయమైన పరిహారమిచ్చి ఆదుకోవాలంటూ వేడుకోలు



బూదగవి వద్ద వేరుశెనగ పంటను తొలగించిన దృశ్యం



వర్షాధారం కింద సాగులోవున్న కంది పంట

**ఉరవకొండ, అక్టోబర్ 23 ప్రభాతవార్త**

వర్షాభావ పరిస్థితులు రైతులను కష్టనష్టాలపాలు చేశాయి. ఖరీఫ్ పంట కాలంలో రైతులు సాగు చేసిన వేరుశెనగ పంట దిగుబడి చూస్తే పెట్టుబడులు కూడా తిరిగిరాలేదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు 30 నుంచి 35వేల రూపాయలు పెట్టుబడికి ఖర్చు పెడితే కనీసం 10వేల రూపాయలు దిగుబడి కూడా గగణంగా మారిందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టుకు రెండు మూడు కాయలు కూడా లేకుండా పోయాయని పంట తొలగించి నూర్పిడి చేయిస్తే దిగుబడి కూలిడబ్బులకే సరిపోతోందని అంటున్నారు. హంద్రీనీవా డిస్ట్రిబూటరీ కాలువలు, పిల్ల కాలువలు అభివృద్ధి చేసివుంటే ఈ పరిస్థితులు ఉండేవి కాదని కాలువ నీటితో మంచి దిగుబడులు సాధించేవారమని ఉరవకొండ ప్రాంత రైతులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ మండలంలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 37,400 ఎకరాలు కాగా అందులో ఈ ఏడాది 32,600 ఎకరాల్లో వివిధ పంటలు సాగుకాగా వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రధాన పంట వేరుశెనగ కేవలం 9,600 ఎకరాల్లో, కంది 11,800 ఎకరాల్లో మిగిలిన భూమిలో వివిధ రకాల పంటలు సాగు చేశారు. ప్రభుత్వం రైతులకు 40శాతం రాయితీపోను క్వింటాల్ 4,800 రూపాయల చొప్పున మండలంలో 1,600 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనకాయలు మాత్రమే పంపిణీ చేసింది. అయితే ఆశ చావక రైతులు అరకొర తేమలోనే పంటను సాగుచేసి విత్తనం, ఎరువులు, ఇతరత్రా సేద్యం ఖర్చులని ఎకరాకు 30 నుంచి 35వేల రూపాయలు ఖర్చు పెట్టారు. అయితే విత్తనం వేయడం మొదలు చెట్ల ఊడలు దిగి కాయలు గట్టిపడే వరకు వరకు కూడా సరైన సమయంలో అప్పుడప్పుడు చినుకులు తప్ప సాధారణ వర్షాలు కూడా పడకపోవడంతో చెట్టుకు రెండు మూడు కాయలు కూడా గట్టిపడక దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. తమ భూములకు అత్యంత సమీపం నుండే హంద్రీనీవా కాలువ పారుతున్నా ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ, పిల్ల కాలువల వ్యవస్థను అభివృద్ధి చేయకపోవడంతో నీటిని ఎండుతున్న పంటలకు మళ్లించుకునే పరిస్థితులు లేకపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఉద్యోగం వదిలొచ్చి వ్యవసాయం చేస్తే కోలుకోలేని దెబ్బ పడింది : కురుబ వన్నూరుస్వామి, బూదగవి గ్రామం



హైదరాబాద్‌లోని ఒక ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో అకౌంటెంట్‌గా పనిచేసే వాడిని వ్యవసాయం మీద ఆసక్తితో ఉద్యోగం వదిలేసి అక్కడ సంపాధించిన డబ్బును తీసుకొచ్చి సొంత భూమి 2.5 ఎకరాలతోపాటు మామ చంద్రశేఖర్ భూమి 1.5 ఎకరాలు కౌలుకు తీసుకొని వేరుశెనగ పంట సాగు చేస్తే కోలుకోలేని దెబ్బపడింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎకరాకు రెండు బస్తాల దిగుబడి కూడా గగణమైంది. దిగుబడి పంట తొలగించిన కూలీలకు కూలీ ఇవ్వడానికే సరిపోతోంది.

### హంద్రీనీవా పిల్లకాలువ పూర్తీ చేసివుంటే నష్టపోయేవాడిని కాదు : కురుబ తిప్పయ్యస్వామి, బూదగవి గ్రామం



నా పొలానికి సమీపం నుండే హంద్రీనీవా పిల్లకాలువ వెళుతుంది. ఎప్పుడో కొన్నేళ్ళ క్రితం కాలువ తవ్వి అసంపూర్తిగా వదిలేయడంతో నేడు కాలువ ఎక్కడుంతో కూడా గుర్తుంచడానికి వీలులేకండా పూడి పోయింది. కాలువ పూర్తీ చేసి వుంటే నేడు వర్షాలు కురవకపోయినా కాలువ నీటిని పంటలకు మళ్లించుకొని నష్టం జరుగకుండా చూసుకునేవాడిని. అయితే ఆ పరిస్థితిని ప్రభుత్వాలు కల్పించలేదు. 3 ఎకరాల్లో వేరుశెనగ సాగుకు లక్ష రూపాయలకుపైగా ఖర్చు పెడితే 30వేల దిగుబడి కూడా రాలేదు.

# పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి

- సమన్వయంతో చట్టపరంగా ముందుకెళ్లాలి - రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత



హోంమంత్రి తానేటి వనతను సన్మానిస్తున్న డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి



డీఎస్పీలకు పతకాలను అందజేస్తున్న మంత్రి, డిజిపి




పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి, డిజిపి



శిక్షణ పూర్తి చేస్తున్న డీఎస్పీలతో మంత్రి, డిజిపి

**అనంతపురం, అక్టోబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి**

అందరినీ సమానంగా చూస్తూ పాదర్శకంగా విధులు నిర్వర్తించాలని రాష్ట్రం హోంశాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. సోమవారం అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 28 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో మంత్రితో పాటు డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇక్కడ నేర్చుకున్న దానికి క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉంటాయ న్నారు. అందరినీ సమానంగా చూస్తూ విచక్షణతో మెలగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నారు. అందర్నీ సమన్వయం పరుచుకుని ముందుకెళ్లాలన్నారు. రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఒత్తిడికి లోనుకాకుండా సాఫీగా పని చేయాలన్నారు. ఎవరైన బాధితులు న్యాయం కోసం మన వద్దకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి సకాలంలో చర్యలు తీసుకోవాలన్నారు. మహిలల సమస్యలతో కూడా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. నిరక్ష్యం వహించరాదని చెప్పారు. మన ప్రవర్తన బాగుండాలన్నారు. పోలీసుస్టేషన్లకు వచ్చే ప్రజల మానసిక ఆలోచనలకు అనుగుణంగా చట్టపరంఆ వ్యవహరించాలన్నారు. పోలీసుల మెరుగైన పనితీరుకు ఉదాహరణ ఇటీవల ఏలూరులో అమ్మాయిపై యాసిడ్ దాడి జరిగిందని, తక్షణమే స్పందించి ఆస్పత్రిలో చేర్పించి ప్రాణాలను కాపాడేందుకు యత్నించారని, కానీ ఆ అమ్మాయి చనిపోయిందన్నారు. ఆ కేసు ని ందితులను కేవలం మూడున్నర నెలల కాలంలో 20 సంవత్స రాల వరకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. ఆ అమ్మాయి కుటుంబానికి కూడా పరిహారం అందిందని చెప్పారు.రాష్ట్రంలో గత ఏడాది 122 కాలక కేసుల దర్యాప్తు పర్యవేక్షణను జిల్లా ఎస్పీలకు అప్పగించామని అఆన్నరు. ఈ సంవత్స రం కూడా ఎస్పీలకు ఒక్కొక్కరికి 50 కేసులను అప్పగించగా ఇప్పటికే 30 కేసుల వరకు తీవ్ర శిక్షలు పడ్డాయని అన్నారు. మహిలల భద్రత కోసం దిశ యాప్, అవినీతి నిరోధక అప్లికేషన్‌లు ఉన్నాయని అన్నారు. ఇప్పటికే 1.24 కోట్ల మంది రిజిస్ట్రరు చేసుకున్నారని తెలిపారు. రాష్టట పోలీసు శాఖ భారీగా టెక్నాలజీని వినియోగిస్తో ందని చెప్పారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. గంజాయి నియంత్రణకు గట్టి చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆంధ్ర, ఓరిస్సా సరిహద్దుల్లో కూడా ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్‌డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనబరిచిన ప్రొబేషనరీ డీఎస్పీలకు రాష్ట్ర మంత్రి చేతులమీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు.

# ప్రశాంతి నిలయంలో ఘనంగా దసర పర్వదిన వేడుకలు









**పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో దసర పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత సభా మందిరంను వివిధ రకాల పుష్పాలు, ప్రత్యేక అలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేశ విదేశీ భక్తులతో ప్రశాంతి నిలయం కిటకిటలాడింది. దసర పండుగ సందర్భంగా విశ్వశాంతిని కాంక్షిస్తూ ప్రతి సంవత్స రం నిర్వహించే వేదపురుషసప్తాహ జ్ఞాన యజ్ఞం పూర్ణచంద్ర ఆడిటోరియంలో 7 రోజుల పాటు కొనసాగి మంగళవారం జరిగిన పూర్ణాహుతితో ముగిసింది. యజ్ఞం అనంతరం నదీ పుణ్యజలాలను ఋత్వికులు భక్తులపై సంప్రోక్షించారు. చిన్నారులు నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం మహేష్ రాఘవన్ బృందం చే సంగీత గాన కచేరీ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఏర్పాట్లు చేశారు. సిఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, సత్యసాయి యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ చక్రవర్తి, నాగానంద, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, మాజీ మంత్రి గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కిటకిటలాడిన ఆలయాలు

పుట్టపర్తి పట్టణంలో దసర పండుగను పురస్కరించుకొని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజల కార్యక్రమాలు నిర్వహించారు. చిత్రావతి నది ఒడ్డున వెలసిన దుర్గాదేవిగుడిలో దసర వేడుకలు ఘనంగా జరిగాయి. తొమ్మిదిరోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. దుర్గామాతను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున దుర్గా ఆలయానికి చేరుకోగా, భక్తులతో కిటకిటలాడింది. అదే విధంగా ఎనుములపల్లిలోని ఆంజనేయస్వామి దేవాలయంలో వెలసిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలలో అన్నదానం ఏర్పాటు చేశారు.

# ఆర్అండ్‌బి ఇంజనీర్ల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

- దెబ్బతిన్న పెన్నా బ్రిడ్జిపై ద్విచక్రవాహనం బోల్తా - ప్రమాద సూచికలు లేకపోవడమే కారణం




**హిందూపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త**

రోడ్డు భవనాల శాఖ ఇంజనీర్ల క్షమించరాని తీవ్ర నిర్లక్ష్యం కారణంగా ఒక నిండు ప్రాణం బలైంది. స్థానిక టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని పోచంపల్లి వద్ద రెండేళ్ల క్రితం పెన్నానది బ్రిడ్జి వరదలకు కొట్టుకపోగా అక్కడ ప్రమాద హెచ్చరికల బోర్డులు లేదా అడ్డుగా ఏమి వేయకపోవడంతో మంగళవారం తెల్లవారుజామున ద్విచక్రవాహనదారుడు వెంకటశివారెడ్డి (51) తెగిన బ్రిడ్జి వద్దకు రాగానే బ్రేకు వేయడానికి తీవ్రంగా ప్రయత్నించినప్పటికి అదుపుతప్పి గాల్లోకి ఎగిరి కిందపడడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం ఈ సంఘటన తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో అక్కడికి తరలివచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మధ్యాహ్నం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కర్ణాటకలోని కోడిగేపల్లి వద్ద వున్న రెడ్డిపల్లికి చెందిన మృతుడు ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేసేవాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు వున్నారు. ఇదిలా వుండగ తెగిన బ్రిడ్జి పక్కన తాత్కాలింగా ఇనుప బ్రిడ్జిను గతంలో ఏర్పాటు చేశారు. నూతన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆ ప్రాంత వైసిపి కౌన్సిలర్, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. జిల్లా కలెక్టర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి గతంలోనే పలుమార్లు సమస్యను తీసుకెళ్లారు. మంత్రి చొరవతో 80 లక్షల నిధులు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు విడుదలై టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికి ఇంకా పనులు ప్రారంభం కాలేదు. బ్రిడ్జి దెబ్బతిన్న రెండేళ్లలో ఎన్నోసార్లు రోడ్డు ప్రమాదాలు ఇక్కడ జరిగినప్పటికి సంబంధిత శాఖ ఇంజనీర్లలో చలనం రాకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శన మని ప్రమాద హెచ్చరికలను ఏర్పాటు చేయని సంబంధిత ఇంజనీర్లను బాధ్యులు చేసి సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆదర్శ డిసిపిఓ డాక్టర్ దాసరి సుబ్రహ్మణ్యం

- దశాబ్ద కాలం పాటు అనంత జిల్లాలో ఉద్యోగ యానం - బదిలీపై చిత్తూరు జిల్లాకు భావోద్వేగంతో పయనం



బదిలీ అయిన డిసిఓ డాక్టర్ దాసరి సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 24 ప్రభాతవార్త బ్యూరో**

డాక్టర్ దాసరి సుబ్రహ్మణ్యం చిత్తూరు జిల్లా సోమల మండలం అడుసుపల్లి అనే కుగ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు దాసరికృష్ణయ్య, చెన్నమ్మ అల్లారు ముద్దుగా పెంచారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, పట్టుదలను అలవరిచారు. ముగ్గురు అక్కల ముద్దుల తమ్ముడుగా ఎన్నో అనుబంధాలతో బాల్యం సాగింది. ఇంటర్మిడియెట్ వరకు సోమలలోనే విద్యాభ్యాసం సాగించారు. తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్స్ కాలేజి (ఎస్‌జిఎస్)లో బీఎస్సీ, (బిజడ్‌సి) పూర్తి చేశారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లమో ఇన్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్ (పిజిడి హెచ్‌ఎం) అభ్యసించారు. అందులో భాగంగా శ్రీవేంకటేశ్వర ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్)లో ప్రాజెక్టు వర్క్ పూర్తి చేయడంలో తన ప్రతిభను చాటుకున్నారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డిటి)లో మెడికో సోషల్ వర్క్ విభాగాధిపతిగా అనంతపురంజిల్లాలో 12 సంవత్స రాల పాటు సేవలందించారు. ఆర్డిటి సహకారం, ప్రోత్సాహంతో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సామిజక శాస్త్ర విభాగంలో పిజి చేశారు. వరుసగా ఎం.ఎ. (సోషియాలజీ), ఎంఫిల్, పిహెచ్‌డి పూర్తి చేసి తన ప్రత్యేకతను చాటుకున్నారు. మహిళల్లో గర్భసంచి కేన్స ర్‌ను తక్షణమే గుర్తించే ప్యాప్ స్మియర్ పరీక్ష ప్రాధాన్యత గురించి ఎంఫిల్ అధ్యయన పత్రంలో వివరించారు. క్యాన్సర్ వ్యాధిపట్ల సరైన అవగాహన లేక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్న ఆనాటి రోజుల్లో దాసరి సుబ్రహ్మణ్యం చేసిన అధ్యయనం సామాన్య ప్రజలతోపాటు వైద్య రంగానికి కూడా ఎంతగానో ఉపయోగపడింది. రొమ్ముక్యాన్స ర్, గర్భసంచి క్యాన్స ర్ బాధితులు-సామాజిక, మానసిక సమస్యలు అనే అంశంపై లోతైన పరిశోదన సాగించి పిహెచ్‌డి పట్టా పొందారు. ఆర్డిటి ఫౌండర్ ఫాదర్ విన్సెంట్‌ఫెర్రర్, సిస్టర్ అనే ఫెర్రర్‌లకు తన పరిశోధనా గ్రంథాన్ని సుబ్రహ్మణ్యం అంకితమిచ్చారు. అదే సమయంలో బత్తలపల్లిలోని ఆర్డిటి ఆసుపత్రిలో క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్‌ను మొదట ఫెర్రర్ దంపతులు నెలకొల్పారు. తరువాత కొంత కాలానికి 20 పడకల ఆసుపత్రి క్యాన్సర్ పెయిన్ అండ్ ఫ్యాలియేటివ్ కేర్ సెంటర్‌ను స్థాపించారు. దీంతో దాసరి సుబ్రహ్మణ్యం మరింత విస్తృతంగా తన సేవలందించారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రవేశ పెట్టిన జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డిసిపియు)లో డా.దాసరి సుబ్రహ్మణ్యం ఉద్యోగం సాధించారు. అనంతపురంజిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఓ)గా ఎంపికై, 2013 జూన్ 26న విధుల్లో చేరారు. పిల్లల రక్షణ, సంరక్షణ కోసం జిల్లాలో దశాబ్ద కాలం పాటు విశేష సేవలందించారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తూరు జిల్లా డిసిపిఓగా ఆయనను బదిలీ చేసింది. ఆంధ్రప్రదేశ్ మహిళా శిశు సంక్షేమ శాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రెండు దశాబ్దాలకుపైగా అనంత అనుభవాలు, అనుభూతులను దాసరి మూటగట్టుకున్నారు. యూనివర్సిటీ విద్యార్థిగా, పరిశోధకుడిగా, సామాజిక కార్యకర్తగా, పిల్లల సేవలో నిబద్దత గత ప్రభుత్వ అధికారిగా తనను తాను నిరూపించుకున్నారు. సొంత జిల్లాకు బదిలీ రావడం ఆనందమే అయినా మనసునిండా భావోద్వేగంతో కదలి వెళ్తున్నారు.

## ఘనంగా జంబుస్వారి ఉత్సవం



ఎద్దులు కట్టి స్వారీ చేస్తున్న దృశ్యం

అగళి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త

గత 50 ఏళ్ల క్రితం దసరా పండుగ అంటే అష్టమి, నవమి తర్వాత విజయదశమి వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించే వారు. అందులో భాగంగానే రామాపురం గ్రామానికి చెందిన రైతులు శ్రీనివాస్, కిష్టప్ప అనే వారు తమ ఎద్దులను సుందరంగా వివిధ రకాల పూలతో అలంకరించడంతోపాటు ఎద్దుల బండ్లను వివిధ రకాల పూలతో కలర్ పేపర్లతో పచ్చని మామిడి అరటి తోరణాలతో అలంకరించి అగళి పుర వీధుల్లో జంబు స్వారీ చేశారు. నాలుగైదు ఎడ్ల బండ్ల వారితోపాటు ట్రాక్టర్లతో, సైకిళ్లపై చిన్నారులను కూర్చోబెట్టుకుని కొత్త దుస్తులు ధరించి జంబు స్వారీ చేశారు. ఈ జంబు స్వారీ చూపరులను ఆకట్టుకుంది.

## తేదేపాలో చేరిన వైకాపా కార్యకర్తలు



వైకాపా కార్యకర్తలను తెదేపాలోకి ఆహ్వానిస్తున్న గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, అక్టోబర్ 24 (ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని సిసి గిరి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త జాలప్ప తన అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి వారికి పసుపు కండువా కప్పి సాదరంగా తేదేపాలోకి ఆహ్వానించారు. అలాగే గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకుందని రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. తదనంతరం తెలుగుదేశం పార్టీలోకి చేరిన పలువురు మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని కావున రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశ ంపార్టీ గెలుపు తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి జికె.ఈరన్న, హనుమంతరాయప్ప, రంగనాథ్; శంకర్ జులప్ప, పండప్ప, తిప్పన్న, సిద్దేష్, యూనిట్ ఇన్‌చార్జ్ ఏంజెరప్ప తదితర తెలుగుదేశ ంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు



శంకరేశ్వరస్వామిని,వీరభద్రస్వామిని అలంకరించిన దృశ్యం

అగళి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త

శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని 9 రోజులు ఘనంగా జరుపుకున్న మండల ప్రజలు దశమి రోజు విజయదశమిని జంబు స్వారీలతోపాటు ఉత్సవ విగ్రహాలను వివిధ రకాలపూలతో అలంకరించి, పల్లకి ఎక్కించి పుర వీధుల్లో తిప్పిన అనంతరం శంకరేశ్వరస్వామి గుడి వద్ద శంకరేశ్వరస్వామి, సీతారామాంజి నేయస్వామి, రంగనాథస్వామి, కాలమ్మ దేవతల ఉత్సవ విగ్రహాలను ఒక చోట కూర్చో బెట్టి కరణం ప్రకాష్, యజమాని సురేష్, గౌడులు దైవరాజు, దొడ్డ రంగే గౌడ్, పురోహితులు, సీతారామశాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రిల ఆధ్వర్యంలో మంత్రాలను జపించి జమ్మి జట్టుకు పూజలు నిర్వహించి బాణాలను వేయడం తదితర కార్యక్రమాలను పూరించారు. గ్రామస్తులు విశేష సంఖ్యలో పాల్గొని వివిధ దేవతా మూర్తులను పూజలు నిర్వహించారు. వీరితోపాటు అనంతరం సీతారామశాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రిల ఆశీర్వాదాలను భక్తులు పొందారు. నవమి తర్వాత 9 రోజులు పూర్తి అయిన తర్వాత 10వ రోజు విజయదశమితో దసరా వేడుకలను పూర్తి చేసుకున్నారు. అన్ని దేవతలు ఒక చోట కూర్చోబెట్టి పూజలు చేయడం ఆ దేవతల ఈ దేవతల అక్షింతలను, శమి పత్రాలను బదిలీ చేసుకోవడంతోపాటు శాస్త్రుల ఆశీర్వాదంతో కార్యక్రమం ముగి సింది. మహా మంగళ హారతి, అభిషేకం అనంతరం కార్యక్రమాలు పూర్తి అయ్యాయి.

## జగనాసుర దహనం అనే కార్యక్రమం

రామగిరి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త

రామగిరి మండలం శ్రీహరి పురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు జగనాసుర దహనం అనే కార్యక్రమంలో భాగంగా సైకో పోవాలి, నినాదం అనే లేఖలను దహనం చేయడం జరిగంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన హాలెండ్ మహిళ



నిరుపేదలకు నిత్యవసర వస్తువులు అందిస్తున్న క్రిష్టినా

పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 24, (ప్రభాతవార్త

హాలెండ్ దేశానికి చెందిన క్రిష్టినా అనే సత్యసాయి భక్తురాలు గుడిసెలలో నివాసముంటున్న నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నివశిస్తున్న నిరుపేదలకు 10 రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. క్రిష్టినా ప్రతి యేడాది హాలెండ్‌నుండి పుట్టపర్తికి సత్యసాయి బాబా దర్శనార్థం వస్తుంటారు. ఇటువంటి తరుణంలో కొద్దిరోజులు ఇక్కడే ఉండి నిరుపేదలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం 150 కుటుంబాల వారికి వీటిని పంపిణీ చేసినట్లు తెలియజేశారు. భగవాన్‌సత్యసాయి బాబా ప్రపంచ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు సేవా సమితుల ద్వారా అందిస్తున్నారని, బాబా సేవ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తన వంతుగా దసర సందర్భంగా నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నిరుపేదలు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. పండుగ పూట పస్తులు ఉండకుండా నిత్యవసర వస్తువులు అందించడం హర్షదాయకమని పలువురు కొనియాడారు.

## మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ



మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తి,అక్టోబర్ 24, (ప్రభాతవార్త

దసర పర్వదిన వేడుకలను పురస్కరించుకొని మున్సి పల్ కేంద్రమైన పుట్టపర్తిలో మున్సిపల్ కార్మికులకు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మంగళవారం నూతన వస్త్రాలను పంపిణీచేశారు. భగవాన్‌సత్యసాయిబాబా చూపినమార్గంలో ప్రేమే లక్ష్యం...సేవే మార్గం... అనే ధృఢ సంకల్పంతో శక్తికి మించి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు సామకోటి ఆదినారాణ పేర్కొన్నారు. ఈ మేరకు పుట్టపర్తి మున్సి పల్ కార్మికులు 28 మందికి వారి సేవలను గుర్తిస్తూ నూతన వస్త్రాలు అందజేయడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మున్సి పల్, పంచాయతీ కార్మికులకు తన వంతుగా నూతన వస్త్రాలు అందిస్తున్నట్లు సామకోటి ఆదినారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి జిల్లా నాయకులు దయ్యాల ఉమాపతి, తెదేపా నాయకులు గంగాధర్, శంకర్, లక్ష్మినారాయణ, మాజీ కౌన్సి లర్ కృష్ణవేణమ్మ, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెంచమ్మ దేవికి విశేష పూజలు



ప్రత్యేక పూజల దృశ్యం

అమరాపురం,అక్టోబర్ 24,(ప్రభాతవార్త

అమరాపురం మండలం ఉదుగురు గ్రామంలో వెలసిన శ్రీ కేంచమ్మ దేవి నవరాత్రుల ఉత్స వాల వేడుకల్లో భాగంగా అమ్మవారి ప్రత్యుక పూజలో మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.అదేవిధంగా అమరాపురం కన్వీనర్ గణేష్,మాజీ ఎంపిపి కృష్ణమూర్తి,మాజీ సర్పంచ్‌లు ప్రకాష్,చంద్రప్ప,జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు మంజునాథ్ నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరాం,మైనార్టి నాయకులు దాదు.మాజీ సర్పంచ్ సకునప్ప,ఉదుగురు రాజు,రామకృష్ణ,మాజీ డీలర్ శ్రీనివాస్,రామన్న అమరాపురం మండల టిడిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేత చోళసముద్రం

లేపాక్షి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త



నగదు అందచేస్తున్న దృశ్యం

దసరా పండుగను పురస్కరించుకుని మండలంలోని చోళ సముద్రం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సోమ వారం ఫైనల్‌మ్యాచ్ లేపాక్షి, చోళసముద్రం మధ్య జరిగింది. ఈ పోటీల్లో చోళసముద్రం జట్టు విన్నర్‌గా లేపాక్షి జట్టు రన్నర్‌గా నిలిచాయి. క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన విన్నర్ జట్టుకు 7 వేల రూపాయలు, రన్నర్ జట్టుకు 4 వేల రూపాయలను చోళసముద్రం గ్రామానికి చెందిన రామనందన్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, అనిల్, అశోక్, చెన్నకృష్ణ, గంగారాజు, ఈశ్వర్, తిప్పన్న, చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షిలో ముగిసిన దసరా ఉత్సవాలు




శ్రీదుర్గాదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం, పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయంలో దసరా ఉత్స వాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. 9 రోజులుగా వీరభద్రస్వామి ఆలయంలో దసరా ఉత్స వాలు ఘనంగా జరిగాయి. దుర్గాదేవి రోజుకొక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ దసరా ఉత్స వాల్లో చివరిరోజు సోమవారం దుర్గాదేవికి వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శివపార్వతుల గ్రామోత్స వాన్ని భక్త జనసందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయం నుండి శివపార్వతుల ఉత్స వ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వాహనంపై వుంచి లేపాక్షి పురవీధుల్లో ఊరేగింపుగా నంది విగ్రహం వరకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార క్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన లలిత మహేశ్వరీ అమ్మవారి హోమం

- మహిళలకు చీరలు పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, అక్టోబర్ 24, (ప్రభాతవార్త

విజయదశమి పర్వదినం సందర్భంగా పుట్టపర్తి మండల పరిధిలోని మామిళ్ళకుంట క్రాస్ నందు శ్రీసాయి అమృత ఆస్ట్రాలజీ యోగా ట్రస్ట్ నిర్వాహకులు వర్మస్వామిజీ ఆధ్వర్యంలో ఘనంగా లలితా మహేశ్వరి అమ్మవారి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చీరలు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా జరిపించారు. ఇంతటి పవిత్ర కార్యంలో తనను కూడా భాగస్వామి చేసినట్లు పల్లె రఘునాథ్ రెడ్డి ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా సాయిబాబా 105వ పుణ్య తిథి



శిరిడి సాయి బాబా దృశ్యం

ధర్మవరం,అక్టోబర్ 24,(ప్రభాతవార్త

పట్టణంలోని సాయి నగర్లో గల శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో మంగళవారం నాడు అర్చకులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శిరిడి సాయిబాబా సమాధి అయి 105 సంవత్స రాము పూర్తి అయిన సందర్భంగా బాబా విగ్రహానికి ప్రత్యేకమైన పూజలు,అభిషేకాలు అర్చకులు నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిబాబా విగ్రహాన్ని ప్రత్యేక పూల మాలతో సత్కరించిన వైనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.తొలుత ప్రత్యేక పూజలతో పాటు పంచామృత అభిషేకము,జలాభిషేకం కూడా అర్చకులు నిర్వహించారు.అనంతరం సాయి బాబా పుణ్యతిథి సందర్భంగా బాబా జీవిత చరిత్రను భక్తులకు కమిటీ వారు తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ చేతుల మీదుగా భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సూర్యప్రకాష్,కార్యదర్శి రాంప్రసాద్,కోశాధికారి హేమంత్‌కుమార్‌తో పాటు సభ్యులు సూర్యనారాయణ,టి.సి.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ మొమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా కొత్తచెరువు జట్టు

పుట్టపర్తి, అక్టోబర్ 24, (ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్‌సిపి సిఇసి సభ్యుడు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 8వ తేదిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా పోష్టర్లను ఆవిష్కరించి ప్రారంభించిన వైఎస్ఆర్ క్రికెట్ టోర్నీ సోమవారం దసర పర్వదినాన జరిగిన ఫైనల్‌మ్యాచ్‌తోముగిసింది. ఈ టోర్నీ విజేతగా కొత్తచెరువుకు చెందని ఇండియన్ సీనియర్స్ జట్టు విజేతగా నిలవగా, బుక్కపట్నం మండలం అగ్రహారంకుచెందిన జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కొత్తచెరువు ఇండియన్ సీనియర్స్ జట్టు 16 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అగ్రహారం జట్టు 15.4 ఓవర్లకు 112 పరుగుల వద్ద ఆలౌట్ అయ్యింది. దీంతో ఇండియన్‌సీనియర్స్ జట్టును విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎఆర్ డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, యువనాయకుడు చక్రధర్ రెడ్డిలు ఇరుజట్ల ఆటగాళ్ళకు ట్రోఫీలతో పాటు విజేతజట్టుకు రూ.75వేలు, రన్నరప్ జట్టుకు రూ.40 వేల నగదు బహుమతి అందజేశారు. ఇదే కార్యక్రమం నందు మండల స్థాయిలో కూడా విజేతలు, రన్నరప్‌గా నిలిచిన జట్లకు బహుమతులు, నగదు పురస్కారాలు అందజేశారు.

## ముగిసిన దసరా ఉత్సవాలు

- కన్యకా పరమేశ్వరిగా అవతారం

తాడిమర్రి, అక్టోబర్ 24 (ప్రభాతవార్త



శరన్నవరాత్రి ఉత్స వాలు మంగళవారం నాటిటి పూజలతో ముగిశాయి. చివరి రోజు మంగళవారం ఉదయం వసంతోత్స వాలను నిర్వహించారు. అందంగా అలంకరించి పూల రథంలో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి గ్రామంలో ఊరేగించారు. వసంతోత్స వంలో భాగంగా ఆర్యవైశ్యులందరూ పలు రకాల కుంకాలతో, కుంకుమ నీళ్ల చల్లుకున్నారు. అనంతరం అమ్మవారి రథాన్ని ఆలయం నుంచి వీరభద్ర స్వామి గుడి వరకు తీసుకెళ్లి ప్రత్యేక పూజల అనంతరం ఆలయానికి అమ్మవారి రథాన్ని చేర్చారు. అనంతరం భక్తులకు ముంటిమడుగు సుబ్బయ్య, సత్యనారాయణమ్మల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి పలురకాల పుష్పాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా పద్మావతి, వెంకటరమణ స్వామి రథసారథ వేడుకలు



మొక్కులు తీర్చుకుంటున్న జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి

బెలుగుప్ప, అక్టోబర్ 24 (ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని బూదిగుమ్మ, రామసాగ్రంలో వెలిసిన పద్మావతి, వెంకటరమణ స్వామి రథసారధి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పద్మావతి అమ్మవారిని, వెంకటరమణ, భూదేవిలకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో జడ్పిటిసి మమత, త్రిలోక్ నాథ్‌రెడ్డి, సర్పంచు రామకృష్ణమ్మల ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తాదులందరికీ అన్నప్రసాదాలు కూడా అందజేశారు. అందులో భాగంగా అమ్మవారిని, స్వామివారిని రథంలో ఆశీనులను గావించి రథాన్ని లాగడానికి పోటా పోటీగా ఆగ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు. జమ్మి చెట్టుకిందకి వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం త్రిలోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండు సంవత్స రాల నుంచి ఈ రథోత్సవ వేడుకల్లో పాల్గొన్నవారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వీరబొమ్మన్న, గోవిందరెడ్డి, వెంకటరెడ్డి, కేశవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఆలయ అధికారి అంకిరెడ్డి, పూజారులు వాసవిదేవ, జ్ఞానేశ్వర పాల్గొన్నారు.

## జామతోటకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



పూర్తిగా కాలిపోయిన జామ తోట

బెలుగుప్ప, అక్టోబర్ 24 (ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో మంగళవారం హనుమంతరాయుడు అనే రైతు 13 ఎకరాలు జామతోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా హనుమంతరాయుడు మాట్లాడుతూ. 3 సంవత్స రాల నుంచి థైవాన్ రకం జామ తోటను 20వేల మొక్కలునాటామని, ఈ మూడు సంవత్స రాలకి పక్వ దశలో ఉన్న జామ తోటను ఎవరు లేని సమయంలో నిప్పు పెట్టి పూర్తిగా తోటంతా జామ చెట్లు కాలిపోయాయని, కనీసం 20 లక్షలు ఆస్తి నష్టం అయిందని దీనిని వెంటనే ఛేదించి వారిని అరెస్టు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. ఫైరింజన్‌కు ఫోన్ చేసి అది వచ్చేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని వాపోయారు. ఇప్పటికే అప్పుల్లో ఉన్న మాకు ఇలాంటివి ఎదురు అవడం కుంగిపోవడానికి కారణం అవుతోందని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం అందించాలని ప్రాదేయ పడ్డారు.

## టీడీపీ ఆధ్వర్యంలో జగనాసుర దహనం

-సద్గురు అల్లీపీరా మందిరంలో 101 టెంకాలు కొట్టిన టీడీపీ



జగనాసుర దహనం కరపత్రాలను కాల్చుతున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, అక్టోబర్ 23 (ప్రభాతవార్త



తెలుగుదేశం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం విజయదశమి పండుగ రోజు జగనాసుర దహనం కార్యక్రమం కొనసాగింది. రాత్రి పట్టణం లోని పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు జగనాసుర దహనం కరపత్రాలను మంటలోవేసి కాల్చివేశారు. ఉదయం చంద్రబాబు నాయుడు సురక్షితంగా జైలు నుండి బయటకు రావాలని ప్రార్థిస్తూ స్థానిక సద్గురు అల్లీపీరా భజన మందిరంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనాసుర పాలన అంతమై టీడీపీ పాలన రావాలని ఆకాంక్షిస్తూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగ రోజు ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాదినేని రామాంజినేయులు, నూతేటి వెంకటేష్, ప్యారం కేశవా నంద, పి.రాజేష్, యం.రామాంజినేయులు, బోయ సుంకన్న, ఈడిగ ప్రసాద్‌గౌడ్, నిమ్మల ప్రసాద్, శంకర సుదర్శన్, తాజుద్దీన్ యేళ్ల మణిచౌదరి, ప్యారం భరత్, ఈశ్వరయ్య, పామిడి నూర్, నూర్, వడ్డే లాలుస్వామి పాల్గొన్నారు.

# ఘనంగా విజయదశమి పర్వదిన వేడుకలు

- జమ్మివృక్షం వద్ద వేలాది మంది భక్తుల పూజలు - వైభవంగా పల్లకీ సేవలు, గ్రామోత్సవాలు




విజయదశమి పర్వదినం రోజు జమ్మివృక్షంవద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు దృశ్యం, నీలకంఠేశ్వరస్వామి పల్లకీ ఉత్సవం దృశ్యం

ఉరవకొండ, అక్టోబర్ 23 (ప్రభాతవార్త

విజయదశమి పర్వదిన వేడుకలు శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ దశమి సోమవారం ఉరవకొండ ప్రాంతంలో ఘనంగా జరిగాయి. వివిధ ఆలయాల్లో ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, భజనలు కొనసాగాయి. అనాధిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం సోమవారం సాయంత్రం గుంతకల్లు రోడ్డులోని పంట పొలంలోగల జమ్మివృక్షాన్ని వేలాది మంది భక్తులు దర్శించుకొని అక్కడ దుర్గామాత అమ్మవారి చిత్రపటంవద్ద జమ్మిపత్రిని ఉంచి పూజలు నిర్వహించారు. స్థానిక కామన్నకట్ట ప్రాంతంలోగల కాత్యాయనీ సమేత నీలకంఠేశ్వరస్వామి ఉత్స వమూర్తులను పల్లకీలో కొలువుదీర్చి అర్చక అభివృద్ధి ట్రస్టు ఆధ్వర్యంలో వైభవంగా గ్రామోత్స వం నిర్వహించగా ఆలయ అర్చకులు మఠం ధనుజయస్వామి, రమేష్‌కుమార్, ప్రకాష్, మల్లికార్జునస్వామి, గంగాధరస్వామి, పత్వతయ్యస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. దుర్గాభవాని, జగదీశ్వరమ్మ, మారెమ్మ, బీరప్ప దేవుళ్ళు అమ్మవార్లను గ్రామోత్స వంగా జమ్మివృక్షం వరకు తీసుకొచ్చి ప్రదీక్షిణలు గావించారు. అనంతరం అనాధిగా వస్తున్న ఆచారం ప్రకారం జమ్మిపత్రాలను తీసుకొచ్చి పెద్దలకందించి వారి పాదాలకు నమస్కరించి ఆశీర్వచనాలు, కానుకలు పొందారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని పెన్నహోబిళంలో స్వయంభూవుగా వెలసిని ఉధ్భవలక్ష్మి అమ్మవారు విజయలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా జగనాసుర దహనం

ఒబుళదేవరచెరువు, అక్టోబర్ 24, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా సోమ వారం టిడిపి శ్రేణులు సైకో పోవాలి అని రాసి ఉన్న పత్రాలను దహనం చేశారు. ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ఆదేశాలతో మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి లో, కొండకమర్లలో దేశం చేస్తోంది రావణాసుర దహనం-మనం చేద్దాం జగనాసుర దహనం కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గం అన్నారు. చంద్రబాబు నిర్దోషి విడుదల అవుతారాని సైకో పోవాలి సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్య దర్శి అంజినప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు నిజాం, మండోజి ఆరీఫ్‌ఖాన్, తుమ్మల మహ బూబ్‌బాష, మీసేవ సుధాకర్, ఓబుళరెడ్డి, సొదీ నాగరాజు, ఎ స్సీ సెల్ నరసింహులు, మో పూరి అంజినప్ప, షబ్బీర్, చాం ద్‌బాష, శ్రీనివాసులు, మస్తా నమ్మ, సాంబశివారెడ్డి, అంజి న్‌రెడ్డి, వెంకటరంగారెడ్డి, నార పరెడ్డి, రఘునాథరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రతులను దగ్ధం చేస్తున్న టిడిపి శ్రేణులు

## భక్తిశ్రద్ధలతో అమ్మవారి శోభామానయాత్ర

ఒబుళదేవరచెరువు, అక్టోబర్ 24, ప్రభాతవార్త : దేవి శరన్నవరాత్రులలో భాగంగా విశేష పూజలందుకున్న అమ్మ వారిని మండల కేంద్రంలోని పు ర వీధుల గుండా భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారి శోభా మాన యాత్ర నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రులలో భాగంగా మం డల కేంద్రంలోని ఎస్సీ కాల నీలో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారికి భక్తులు, ప్రజలు తొమ్మిది రోజు ల పాలు వివిధ అలంకారాలు చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారికి భక్తులు కాయ కర్పూరం సమరి ్పంచి సకాల ంలో వర్షాలు కరిసి ఈ ప్రాంతం అంతా సస్యశామలంగా ఉండాలని వేడుకుం టున్నట్లు భక్తులు తెలిపారు. స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో ఓడిచెరువు గ్రామ సర్పంచ్ గోవిందు ఆధ్వర్యంలో గార్బేజ్ వాహనాలను పూ జలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.



అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు

## బస్సుడ్రైవర్‌పై కేసు నమోదు

ఒబుళదేవరచెరువు, అక్టోబర్ 24, ప్రభాతవార్త : విధి నిర్వహణలో నిర్లక్ష ్యంగా వ్యవహరించి అధిక వేగం తో బస్సు నడిపి ఇద్దరు ప్రయా ణికుల కు తీవ్ర గాయాలయ్యేలా బస్సు ను నడిపి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలి పారు. సోమవారం మధ్యా హ్నాం కదిరి నుండి హిందూపురం వెళుతున్న ఏపి02టిడి1043 నంబరు గల బస్సులో కిక్కిరిసిన ప్రయాణికులతో అధిక వేగంగా బస్సును నడపడం వల్ల యం కొత్తపలి హెచ్‌పీగ్యాస్ గోడన్ వద్ద బస్సు టైర్ పేలిందన్నారు. ఈ ప్రమాదంలో సోమందేపల్లి మండలం సుద్దగుట్లపల్లి కి చెందిన మారుతి, ఓడిసి మండల నల్లగుట్లపల్లికి చెందిన హర్విక్‌రెడ్డి అనే బాలుడు తీవ్రంగా గాయపడ్డాడన్నారు. ఈ ఘటనపై హర్విక్‌రెడ్డి తండ్రి శంకర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై నిర్లక్ష్యంగా బస్సును నడిపిన డ్రైవర్ నాయక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.



గాయ పడ్డ హర్విక్ రెడ్డి

## విశేష అలంకరణలో శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారు

నల్లచెరువు, అక్టోబర్ 24, ప్రభాతవార్త: దసర పండుగను పురష్కరిం చుకొని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి శరన్నవరాత్రుల మహోత్స వముల భాగంగా 9వ రోజు సందర్భంగా సోమవారం దేవస్థానమందు ఆర్యవైశ్య మ హిళలు ఉదయమే స్వామి వారికి విశేష అలంకరణ లతో ప్రత్యేక పుష్పాలతో అలంకరించగా ఆల య అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అమ్మవారికి మంగళహారతులు తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోత్తకంగా నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. అమ్మవారి పూజా కార్యక్రమానికి భీమిశెట్టి వెంకటరామనాథ్, కనకమ్మ, భీమిశెట్టి కాశీనాథ్, రాజ్యలక్ష్మి, సూరే రామయ్య, కల్పన, సూరే లక్ష్మన్న, రమాదేవిలు అమ్మవారికి పూజా కార్య క్రమానికి ఉభయదారులుగా వ్యవహరించారు.



రాజరాజేశ్వరీ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

## మృతురాలి కుటుంబానికి అసనాపురం చంటీ ఆర్థిక సహాయం

తనకల్లు, అక్టోబర్ 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని మార్పురి వాండ్లపల్లికి చెందిన చెరుకూరి శివమ్మ (60) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలు సుకున్న జిల్లా బిజేపి పార్టీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు అసనాపురం చంటి, స్థానిక బీజేపి నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులకు మంగళవారం రూ. 5వేలు ఆర్థిక సహా యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీజేపి పార్టీ అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు బాబా ఫక్రుద్దీన్, జిల్లా గిరిజన నాయకులు లచ్చప్ప,ఎస్‌సి మోర్చా మాజీ ట్రెజరర్ సురేష్, దుగినేపల్లి నేసే జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న బీజేపి నాయకులు

## శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకరణలో శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారు



శ్రీదుర్గాదేవిగా శ్రీచౌడేశ్వరిదేవి



పూజల్లో పాల్గొన్న ఆలయ ధర్మకర్త, తదితరులు

అమడగూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త
అమడగూరు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వదేవి ఆలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు మంగళవారం శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అర్చకులు మంజునాథ అభి షేకాలు, కుంకుమార్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందు లో భాగంగా శ్రీమహాగణపతిపూజ, కుంకుమార్చనలు, తదితర పూజ లు నిర్వహించారు. అమ్మవారిని కనకాంబరం వర్ణం పట్టుచీరతో అలంకరించి 9 రకాల పిండివంటలతో నైవేద్యంగా సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తు లకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మ కర్త పొట్ట పురుషోత్తంరెడ్డి, మల్లికార్జునరెడ్డి, మురళీస్వామి, కాంతిస్వామి, శ్యామురావు, కత్తె రామలింగప్ప, ఆలయ కమిటీ సభ్యులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్‌లో ఘనంగా దసరా సంబరాలు



పూజల్లో పాల్గొన్న ఎస్ఐ బలరాం

అమడగూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త
అమడగూరు పోలీసుస్టే షన్‌లో ఎస్ఐ బలరాం ఆధ్వర్యంలో మంగళవారం దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందు లో భాగంగా పోలీ సుస్టేషన్‌లో పురోహితులు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. పోలీ సు సిబ్బంది పూజా కార్యక్రమంలో పాల్గొని ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ధనుంజయ, హెడ్‌కానిస్టేబుల్ ఆదినారాయణ, సుధా కర్, రమేష్, రత్నాకర్, చంద్ర, భార్గవ్, మున్ని, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న అయ్యప్పస్వామి

ఒబుళదేవరచెరువు, అక్టోబర్ 24, ప్రభాతవార్త : మండల కేంద్రానికి సమీపంలోని యం కొత్తపల్లి బండపై కొలువైన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారి ఆలయంలో మంగళవారం విజయదశమి సందర్భంగా ఆల య నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయి డు ఆధ్వర్యంలో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. స్వామి వారి విగ్రహానికి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి నూతన వస్త్రాలు పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

## బిజేపి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా జెరిపిటి శంకర

నల్లచెరువు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:
భారతీయ జనతాపార్టీ ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా నల్లచెరువు మండలానికి చెందిన జెరిపిటి శంకరను శ్రీ సత్యసాయిజిల్లా అధ్య క్షులు గోరంట్ల మోహన్ శేఖర్,జిల్లా ఓబిసి మోర్చా అద్యక్షులు హసనాపురం చంటి, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిటి ఆంజినేయులు వీరందరికీ హృద యపూర్వక దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జెరిపిటి శంకర మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు పార్టీ బలోపేతం కోస ం, నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం కష్టపడతానని పత్రికా ముఖంగా తెలియజేశారు. నాకు ఈ బాధ్యతలు రావడానికి సహకరించిన బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమగుట్ట విష్ణువర్ధన్‌రెడ్డికి, నా శ్రేయోభిలాసులకు ధన్యవా దాలు తెలిపారు.



జెరిపిటి శంకర్

## బీజేపి గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా గణేష్‌నాయక్

నల్లచెరువు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:
మండల పరిధిలోని బాలేపల్లి తండాకు చెందిన గణే ష్‌నాయక్‌ను సత్యసాయి జిల్లా బీజేపి గిరిజన మో ర్చా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జి ల్లా గిరిజన ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా గిరిజ న ఉపాధ్యక్షులుగా నా ఎన్నికకు సహకరించిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వజ్రభాస్కర్‌రెడ్డికి, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు ఆనంద్‌నాయక్, పార్టీ జిల్లా అధ్య క్షులు జిఎం శంకరతో పాటు పార్టీ నాయకులకు ప్రత్యే కంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నా నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు,నాకు సహకరించిన శ్రేయోభిలాషులకు, పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు గ్రామీణ స్థాయి నుండి పార్టీ బలోపే తానికి కూడా అహర్నిశలు కష్టపడి పార్టీకి పని చేస్తానని తెలిపారు.



గణేష్‌నాయక్

## బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇడగొట్టు శ్రీనివాసులు

అమడగూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త
బిజెపి ఓబిసి మోర్చా శ్రీసత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వెంకట నారాయణపల్లి గ్రామానికి చెందిన ఇడగొట్టు శ్రీనివాసులును నియమిస్తూ జిల్లా అధ్యక్షులు అసనపురం చంటి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసులు గతంలో అఖిల భారతీయ విద్యా ర్థి పరిషత్‌లో విద్యార్థి సంఘం నాయకునిగా అనేక ఉద్యమాలు, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా కిసాన్ మోర్చా జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించి బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు. తనకు ఎంపిక పట్ల ఆయన బిజెపి జిల్లా అధ్యక్షురాలు పురందేశ్వరి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగోలి గోపి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమగుట్ట విష్ణువర్ధ న్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్, శేఖర్, మాజీ ఎమ్మెల్యే పార్థసా రధిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టతకు తనవంతు సాయ శక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



ఇడగొట్టు శ్రీనివాసులు

## నేడు శ్రీవైకుంఠ నారాయణస్వామి ఆలయం భూమి పూజ

నంబులపూలకుంట, అక్టోబర్ 24, ప్రభాతవార్త:
మండల కేంద్రంలో శ్రీవైకుంఠ నారాయణస్వామి దేవాలయం నిర్మాణానికి నేడు భూమి పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ భూమి పూజా మహోత్సవాన్ని తిరుపతిలోని శ్రీని వాస మంగాపురం శ్రీశ్రీశ్రీ స్వరూపానంద గిరి స్వాముల ఆధ్వర్యంలో నిర్వ హించడం జరుగుతుంది. భూమి పూజా మహోత్సవానికి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ తెలియజేశారు.

## వైభవంగా దసరా వేడుకలు



చింతలరాయుడు, బుగ్గరామలింగేశ్వరున్ని దర్శించుకుంటున్న భక్తులు

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త
పట్టణంలో మంగళవారం దసరా వేడుకలు ఘనంగా జరి గాయి. ఉదయాన్నే ప్రజలు స్నానాది కార్యక్రమాలు నిర్వహి ంచి కొత్త వస్త్రాలు ధరించి ఆల యాలకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో పట్టణంలోని శ్రీచి ంతల వేంకటరమణస్వామి, శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, అమ్మవారి శాల, శ్రీసత్యనారాయణస్వామి ఆల యం, శ్రీచౌడేశ్వరిదేవి, శ్రీగాయత్రిదేవి, శ్రీమార్కండేయస్వామి ఆలయాలు కిక్కిరిసిపోయాయి. ఉదయం ఆయా ఆలయాల్లో అమ ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం తూర్పుపాలెంలోని జమి ్మచెట్టు వద్దకు భక్తులు చేరుకుని చుట్టూ ప్రదక్షిణలు చేసి పూజలు చేశారు. శమీ వృక్షం వద్ద చింతలరాయుడు, బుగ్గరామ లింగేశ్వరున్ని భక్తులు దరి ్శం చుకున్నారు. జమ్మిఆకులు తెచ్చి పెద్దలకు ఇచ్చి ఆశీర్వాదాలు పొందారు. పండుగ సందర్భంగా ఆలయాలను వివిధ రకాల పుష్పాలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## ఘనంగా శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి పల్లకిసేవ

యల్లనూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త
దసరా పండుగను పురస్క రించుకుని మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవేంకట రమణస్వామి పల్లకిసేవ ఘనంగా నిర్వహిం చారు. ముందుగా శ్రీదేవి, భూ దేవి సమేత శ్రీలక్ష్మీవెంకట రమ ణస్వామి ఉత్సవ విగ్రహా లకు పూజలు నిర్వహించి వివిధ పూల తో అలంకరించి పల్లకిలో వుంచి మెయిన్‌రోడ్డు, కోటవీధిలో మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. స్వామివారిని భక్తులు దర్శించుకుని టెంకాయలు సమర్పించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.



శ్రీదేవి, భూదేవి సమేత వేంకట రమణస్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

## రజితకవచాలంకృత పార్వతీదేవిగా శ్రీరాజరాజేశ్వరిదేవి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయ ంలో శ్రీరాజరాజేశ ్వరిదేవి అమ్మ వారి శరన్నవరాత్రి ఉత్స వాలల్లో భాగంగా మంగళవారం విజయదశమిని పురస్కరిం చు కుని అమ్మువారు రజిత కవ చాలంకృత పార్వతీదేవి అలం కారంలో దర్శనమిచ్చారు. అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరి ంచారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్న అమ్మవారిని దర్శించుకున్నారు.



శ్రీరాజ రాజేశ్వరిదేవి ప్రత్యేకంగా అలంక రించిన దృశ్యం

## మాజీ మంత్రి శ్రీరాములచే ఆయుధపూజ



ఆయుధ పూజలో పాల్గొన్న మాజీ మంత్రి బి.శ్రీరాములు

బళ్లారి, అక్టోబర్24, ప్రభాతవార్త ; కర్ణాటక మాజీ మంత్రి, రాష్ట్ర బీజేపీ నాయ కు డు బి.శ్రీరాములు నగరం లోని తన నివాసంలో ఆయుధ పూజ లో పాల్గొన్నారు. ప్రతి సంవత్స రం దసరా సందర్భ ంగా తన నివాసంలో కుటుంబ సభ్యులతో ఆయుధ పూజలో పాల్గొని విశేష పూజా కార్యక్ర మాల్లో పాల్గొం టున్నట్లు, ధార్మిక విధివిధానాలతో పూజలో పాల్గొన్న శ్రీరా ములు తన నివాసం ప్రాంగణంలో ఉన్న వాహనాలకు, ఇతర ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంలో బుడా మాజీ అధ్యక్షుడు పాలన్న, బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుగుణ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## ఈశాన్య పట్టభద్రుల ఎన్నికలు

### - ఓటర్లుగా చేరేందుకు గ్రాడ్యుయేట్లు ఆధార్‌కార్డు, మార్కుల జాబితా చాలు - జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

బళ్లారి, అక్టోబర్24, ప్రభాతవార్త ; కర్ణాటక ఈశాన్య పట్టభద్రుల క్షేత్రం ఎన్నికలకు గానూ ఓటర్లుగా పేర్లు నమో దు చేసుకునేందుకు విధించిన కొన్ని నియమాలను మార్పు చేస్తూ జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా ఆదేశాలు జారీ చేశారు. ఇంతకముందు నివాస స్థల ప్రమా ణపత్రం డిగ్రీకి సంబంధించిన మార్కులిస్టు తప్పనిసరి అని పేర్కొన బడింది. ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ, కాన్వో కషన్ సర్టిఫికెట్ ఉన్నా అర్జీలను తిరస్కరించిన కారణంగా ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఆసక్తి చూపకపోవడంతో ఓటర్లు నమోదు ప్రక్రియ ప్రమాణం తగ్గిపోయింది. దీంతో ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకుల విజ్ఞప్తి మేరకు నియమాలు మార్చితే తప్పా పేర్లను నమోదు చేసేందుకు గ్రాడ్యు యేట్లు శ్రద్ధ చూపరని, కాన్వోకేషన్ సర్టిఫికెట్, డిగ్రీ చివరి సంవత్స రపు మార్క్స్ కార్డు, పాసింగ్ సర్టిఫికెట్‌లలో దేనినైనా ఒక దాఖలాలు స్థానిక నివాసిగా ఉన్నట్లు ఓటర్ ఐడీ కార్డు, ఆధార్‌కార్డు దేనినైనా ఒకటి ప్రతి చేర్చి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ పేర్లను ఓటర్‌ల జాబితాలో చేర్చేందుకు మాత్రం ముమ్మందు తగు అభ్యర్థికి ఓటు వేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో క్షేత్రంలోని గ్రాడ్యుయేట్లు అయిన ఓటర్లు తమ సమీపంలోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం అయిన తహసీల్దార్ కార్యాలయం, మహానగరపాలికె కార్యాలయంలో అర్జీలు పొంది పైన పేర్కొన్న దాఖలాలతో నవంబర్ 6వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లాధికారి ప్రకటనలో కోరారు.



ప్రశాంత్‌కుమార్ మిశ్రా

## ఇతర జిల్లాలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సేవలు

యాడికి, అక్టోబర్ 24 ప్రభాతవార్త
యాడికి మండల కేంద్రం లోని ఫౌండేషన్ సేవలు ఇతర జిల్లాలకు కూడా వ్యాప్తి చెంది నట్లు అధ్యక్షులు బండారు బాల కృష్ణ తెలిపారు. ఈ నెల 22వ తేదీన నంద్యాల జిల్లా పెద్దఎం తర్ల గ్రామానికి చెందిన పుల్లారెడ్డి మృతి చెందడంతో స్థానికుల ఫౌండేషన్ సభ్యుల సహాయం కోరారు. స్పంది ంచిన ఫౌండేషన్ సభ్యులు సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ పుల్లారెడ్డి మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించినట్లు బాలకృష్ణ తెలిపారు. 21న పప్పూరు మండలం కుమ్మెత నరసాపురం గ్రామానికి చెందిన ఉప్పర కొండప్ప, 24న పప్పూరు గ్రామానికి చెందిన మురళీమోహన్ మృతి చెందాడు. స్థానికులు ఫౌండేషన్ సహాయం కోరారు. మే హెల్ప్ యు ఫౌండే షన్ అధ్యక్షుడు బండారు బాలకృష్ణ వాటి ఇంటి వద్దకు వెళ్లి సాంప్ర దాయ బద్ధగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ సభ్యు లు బాలకృష్ణ, చంద్రశేఖర్, ధృవనారాయణ, చెన్నమయ్య, ఆంజనేయులు, సుధాకర్, శంకరప్ప, శకుంతల, తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

## 26న ప్రభుత్వ పథకాలపై నిరుద్యోగులకు అవగాహన

యాడికి, అక్టోబర్ 24 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులోని ఐకెపి కార్యాలయంలో ఈ నెల 26వతేదీ ఉదయం 10 గంట లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ పథకాలపై నిరు ద్యోగ యువతీ యువకులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించనున్నట్లు ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్ సోమ వారం పత్రికా ముఖంగా తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ పథకాలు తదితర వాటి గురించి పూర్తిస్థాయిలో జిల్లా రీసోర్స్ పర్సన్స్, సత్స ్యశాఖ అభివృద్ధి అధికారులు నిరుద్యోగ యువతీ యువ కులకు అవగాహన కల్పిస్తారన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్

## రజతకవచ విశేష అలంకారంలో గాయత్రిమాత

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త
పట్టణంలోని సంజీవనగర్ రోడ్డులో వెలసిన శ్రీగాయత్రిదేవి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం శ్రీగాయ ్త్రిదేవి అమ్మువారు రజత కవచ విశేష అలంకారములో భక్తులకు దర ్శనమి చ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం అర్చకు లు హర్షవర్ధన్‌శర్మ ఆధ్వర ్యంలో గణపతి పూజ, పుణ్యాహవచనము, ఋత్విగ్వ రణం, పంచగవ్యప్రాసనం, అమ్మవారికి అభిషే కాలు, అర్చనలు, హోమాలు, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



: శ్రీగాయత్రిమాతను ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 24 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కమల పాడురోడ్డు, రాఘవేం ద్రకాలనీ లో వున్న అగాపే వృద్ధా ్శ్ర మంలో మంగళ వారం అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు. నికిడే పకీర 6వ వర్ధంతి సందర్భంగా భార్య మరియమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మరియమ్మ కుటుంబసభ్యులు రాణి, రాజారావు, వసంత, అనిల్‌కుమార్, రంగమ్మ, మేరి, వృద్ధులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**
I,KHAYYUM IMRAN FATHER OF MINOR APPLICANT KHAYYUM SHAIK MOHAMMED AKMAL (OLD NAME) H.NO-26-4-1176 K,HINDUPUR,S.S DT HERE BY CHANGING MY MINOR SON NAME FROM KHAYYUM SHAIK MOHAMMED AKMAL (OLD NAME) TO SHAIK MOHAMMED AKMAL (NEW NAME) HENCEFORTH MY MINOR SON BEING CALLED AS **SHAIK MOHAMMED AKMAL** (NEW NAME) FOR ALL PURPOSES.

**CHANGE OF NAME**
I,KHAYYUM IMRAN FATHER OF MINOR APPLICANT KHAYYUM SHAIK MOHAMMED AJMAL (OLD NAME) H.NO-26-4-1176 K , HINDUPUR,S.S DT CHANGING MY MINOR SON NAME FROM KHAYYUM SHAIK MOHAMMED AJMAL (OLD NAME) TO SHAIK MOHAMMED AJMAL (NEW NAME) HENCEFORTH MY MINOR SON BEING CALLED AS **SHAIK MOHAMMED AJMAL** (NEW NAME) FOR ALL PURPOSES

## ధర్మజాగృతి కార్యంలో శ్రీ కళ్యాణస్వామి సేవలు మహత్తరమైనవి

### - జిల్లా మంత్రి బి.నాగేంద్ర



శ్రీ కళ్యాణస్వామి మఠంలో దసరా ఉత్సవంలో మాట్లాడుతున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర

బళ్లారి, అక్టోబర్24, ప్రభాతవార్త ; సమాజంలో శ్రీ కళ్యాణస్వామిజీ జరుపుతున్న ధర్మ జాగృతి, ఆధ్యాత్మిక కార్యాల ద్వారా మహత్తరమైన సేవలు ప్రజలకు అందజేస్తున్నారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలోని శ్రీ కళ్యాణస్వామి మఠంలో ఏర్పా టు చేసిన శ్రీదేవిపురాణ ప్రవచనం-దసరా ఉత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సర్వ ధర్మాలకు చెందిన అన్నివర్గాల ప్రజలు నివసిస్తున్న ముఖ్యంగా దినసరి కూలీ కార్మికులు, పేద ప్రజలు హెచ్చుగా ఉండే ప్రాంత ంలో కళ్యాణస్వామిజీ ఒక మఠం స్థాపించి ఆధ్యాత్మిక బోధనలతో వివిధ కార్యక్రమాలతో సమాజంలో శాంతిని కాపాడే కార్యాన్ని చేపట్టారన్నారు. నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ద్వారా మహిళల్లో, పిల్లల్లో ధర్మ జాగృతి కల్పించే కార్యాలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో సంగీత, నృత్య, జానపద కళాకారుల్ని ప్రోత్సహించే నేపథ్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమానాలు అందజేస్తుండడం గమనార్హమని, ఈ మఠానికి అవసరమయ్యే అన్ని సౌలభ్యాలను ప్రభుత్వం నుంచి కల్పిం చేందుకు సహకారం అందజేస్తానని తెలిపారు. కలబుర్గి సిద్ధలింగ జగద్గురువు ఆశీర్వచనాలు పలికారు. మఠాధీశుల పరిషత్ అధ్యక్షుడు కళ్యాణ స్వామి నేతృత్వం వహించారు. వివిధ మఠాలకు చెందిన పీఠాధిపతులు, ఇతిహాస అకాడమీ జిల్లా అధ్యక్షుడు టి.హెచ్.ఎం.బసవరాజ్, బి.వెంకటేష్‌ప్రసాద్, బిఆర్‌ఎల్ శీన తదితరులు వేదికపై పాల్గొన్నారు.

